# సారే జహాసే అచ్ఛా

-కె.వాసవదత్త రమణ

విమానం గాల్లోకి లేచింది!

అది చిన్న పిట్టలా మారి పూర్తిగా కనుమరుగయ్యేవరకు గాల్లోకి చేతులు ఊపుతూనే వుంది విజయ. ఆమె చెంపల నిండా ధారాపాతంగా కన్నీళ్లు కారిపోతున్నాయి. ఆమె కడుపులో మెలి తిప్పినట్లు ఏదో వెర్రి బాధ!

"విక్రమ్ వెళ్లి చాలాసేపయింది విజయా" తన కళ్లల్లో కన్నీళ్లు ఆమెకు కనిపించకుండా జాగ్రత్త పడుతూ అన్నాడు సుధాకర్.

"అవును. విక్కి వెళ్లిపోయాడు. మనల్ని వదిలి దూరంగా అమెరికా వెళ్లిపోయాడండీ" అతని రెండు చేతులు గట్టిగా పట్టుకుని బావురుమంది విజయ.

"విజయా! ఏమిటి మరీ చిన్నపిల్లలాగ. ఎంఎస్ చదవడం కోసం వాడు అమెరికా వెళ్లాడు. అంతేగా. అయినా వాడు అమెరికా వెళ్లి పెద్ద చదువులు చదవాలన్నది నీ కోరికే కదా"

"ఏమండీ! నా కోరిక నన్నింతగా బాధ పెడుతుందనికానీ, నా స్వప్నాలు నిజమవుతూ నాకింత గుండె కోత కలిగిస్తాయనిగానీ నేనస్సలు ఎప్పుడూ ఊహించలేకపోయాను. నా లోకమే విక్రమ్. ఇప్పుడు వాడు అమెరికాలో.. నేను ఇక్కడ..." దుఃఖంలో గొంతు పూడుకుపోయింది విజయకి.

ఆమె భుజం చుట్టూ చేయి వేసి "విజయా! ప్లీజ్! ఇక ఏడవకు. అయినా ఎన్నిరోజులని! ఎంఎస్ పూర్తి కాగానే వాడే ఇండియాకు వెనక్కి వచ్చేస్తాడు. పద ఇంటికి వెళదాం" కారు వైపుగా కదిలాడు సుధాకర్.

కారులో ఇంటికి వెళుతుంటే విక్రమ్‌తో తాను అల్లుకున్న అందమైన ప్రపంచం విజయ కళ్ల ముందు కదలాడింది.

★★★

"విక్రమ్! టైమ్ అయిపోతోంది ... త్వరగా కానీ. ఇదిగో టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్. ఆ... ఈ చిన్న బాక్సులో డ్రై ఫ్రూట్స్ పెట్టాను. ఎవ్వరికీ పెట్టకుండా నువ్వే తినాలి. సరేనా! ఏంటి వింటున్నావా? ఈ ప్లాస్టిక్ బాక్సులో ఆపిల్ కట్ చేసి పెట్టాను. ఇంటర్వెల్‌లో తినేయ్. లేకపోతే మరీ నల్లగా అయిపోతావు"

"అబ్బా... అమ్మా అన్నిసార్లు చెప్పకు. నేను అన్నీ తింటానులే" విక్రమ్ పాలు తాగుతూ అన్నాడు.

"పద పద... సందు మొదట్లోకి బస్సు వచ్చేసివుంటుంది" హడావుడిగా అంది.

"అమ్మా! నువ్వు బస్సుదాకా రాకమ్మా. నా బ్యాగు, లంచ్ బాక్సు మోసుకుని నువ్వు వస్తుంటే మా ఫ్రెండ్స్ అందరూ నవ్వుతున్నారు. నేను వెళతానులే."

"చాల్చాల్లే.. వాళ్లేదో అన్నారని నువ్వు ఊరికే ఫీల్ అవ్వకు. అయినా ఈ స్కూలు బ్యాగు ఎంత బరువుగా వుందో చూడు. నడు ఓపక్క టైమ్ అయిపోతోంది" అంటూ చీర కుచ్చిళ్లు పైపైన సవరించుకుని బ్యాగు, బుట్ట తీసుకుని లిఫ్టు దగ్గరకు వచ్చింది.

అప్పుడే వాకింగ్ పూర్తి చేసుకుని పైకి వస్తున్న సుధాకర్ "విజయా! నువ్వు ఇంటికి వెళ్లు. నేను వాడ్ని బస్సెక్కించి వస్తాను. ఆ బ్యాగు ఇలా ఇవ్వు" అన్నాడు.

"వద్దులెండి. నడిచి నడిచి అలసిపోయి ఉంటారు కానీ మీ కోసమని గిన్నెలో కాఫీ కలిపి పెట్టాను రెడీగా. కొద్దిగా వెచ్చపెట్టుకుని తాగేయండి. నేను విక్కీని బస్సు ఎక్కించి క్షణంలో వచ్చేస్తాను."

"ఎంత చెప్పినా నీ మాట నీదేకదా" సుధాకర్ విజయ వంక చూస్తూ నవ్వుతూ అన్నాడు.

"నాన్నా బై..." విక్రమ్ హుషారుగా చెయ్యి వూపుతూ అన్నాడు.

"బై" సుధాకర్ లిఫ్టు డోరు దగ్గరగా వేస్తూ అన్నాడు.

★★★

"ఏమండీ! వచ్చే నెల ఇంటి అద్దె ఇవ్వకండి. మనం అడ్వాన్స్ అడ్జెస్ట్ చేసేద్దాం" కాఫీ తాగుతూ అంది విజయ.

"ఎందుకు?" సుధాకర్ ఆశ్చర్యంగా అడిగాడు పేపర్ పక్కనపెట్టి.

"మనం ఇల్లు మారుతున్నాము కాబట్టి" నిదానంగా అంది.


ఆమె మాటలకు అదిరిపడుతూ "ఏమైందీ? ఈ ఇల్లు బాగానే వుందిగా"అన్నాడు.

"ఆ... బాగానే వుంది. కానీ పాపం విక్కి తెల్లారగట్టే ఐఐటి కోచింగ్ క్లాసెస్‌కి వెళ్లి రావడం ఇబ్బంది అవుతోంది కదా"

"ఫ్లాట్‌లో వున్న పిల్లలతో కలసి ఆటోలో వెళ్తున్నాడు కదా. ఇంకా ఏమిటి నీ ప్రాబ్లమ్?" చిరాగ్గా అన్నాడు.

"అందరి పిల్లలతో నా పిల్లాడ్ని కలపకండి. వాడు జెమ్" గర్వంగా అంది.

"నువ్వు మరీ అతిగా ఊహించుకుంటున్నావు. విజయా! సొంత ఫ్లాట్ కొనుక్కుని



కూడా విక్రమ్ స్కూల్ దగ్గరని ఇక్కడ అద్దె ఇల్లు తీసుకుని ఉంటున్నాం. ఇప్పుడు కాలేజీకి దగ్గరని ఇంకో చోటుకి మారాలంటే ఎలా?''

"ఏముందీ? ఇంకో అద్దె ఇంట్లోకి మారతాం అంతే'' సింపుల్‌గా అంది.

"విజయా! నీకు మరీ అంత మొండితనం పనికిరాదు'' విసుగ్గా అన్నాడు.

"ఏవండీ! విక్కికి చిన్న ఇబ్బంది కలిగినా అది నేను భరించలేను. ఆ విషయం మీకు బాగా తెలుసు''

విజయ కొడుకు విషయంలో కనుక పట్టుదల పట్టిందంటే ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ అది సాధించుకునే వరకు ఇక వదిలి పెట్టదు. అది సుధాకర్‌కి చాలాసార్లు అనుభవమయింది. కాబట్టి అతనింకేం తర్కించలేదు. కొత్త ఇల్లు ఎక్కడ వెతకాలా అన్న ఆలోచనలో పడ్డాడు.

విక్రమ్‌కు ఇంటర్‌లో స్టేట్ 5వ ర్యాంకు వచ్చింది. విజయ ఆ ఆనం

దాన్ని అందరితో పంచుకుని తుళ్లితుళ్లి పడింది సంతోషంతో. యూని వర్సిటీలో ఇంజనీరింగ్‌లో చేరాడు విక్రమ్.


***

"ఏమండీ! నాలుగేళ్లు ఎంత వేగంగా గడిచాయో కదా. అప్పుడే ఈ ఏడాదితో విక్రమ్ బిటెక్ అయిపోతోంది" బెడ్రూమ్‌లో ఎగ్జామ్స్‌కి చదువు కుంటున్న విక్రమ్‌కి ఫ్రూట్‌జ్యూస్ కలిపి ఇచ్చి హాలులో వున్న సుధాకర్ పక్కకి వచ్చి కూర్చుంటూ అంది విజయ.



## పాపం సమీర!

తెలుగులో ఎన్టీఆర్ సరసన అశోక్, నరసింహుడు, చిరంజీవితో జై చిరంజీవ చిత్రాలలో నటించిన సమీరారెడ్డికి పాపం ఎందుకో అదృష్టం కల సిరావడంలేదు. తెలుగులో ఇక లాభం లేదనుకుందేమో మలయాళంలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుని మోహన్‌లాల్ సరసన ఓ చిత్రంలో నటించింది. ఆ చిత్రం సూపర్‌హిట్ అయి తనకు ఎంతో పేరు తీసుకొస్తుందని, ఈ సినిమాతో తను టాప్ స్టార్ అవుతానని ఎంతగానో ఆశ పడింది. కానీ పాపం సమీర ఆశలు అడియాసే అయింది. ఆ చిత్రం యావ రేజ్‌గా నిలవడంతో ఎంతో నిరుత్సాహానికి గురయిందిట సమీరారెడ్డి!




'అవునన్నట్లుగా' తల వూపుతూ ఆమె వంక పరిశీలనగా చూసాడు.

"ఏంటీ మరీ అలా చూస్తున్నారు" నవ్వుతూ తల తిప్పుకుంది.

"విజయా! ఒక్కసారి అద్దంలో నీ ముఖం చూసుకో. కంటి చుట్టూ నల్లటి వలయాలు వచ్చి కొద్దిగా చిక్కినట్లుగా కనిపిస్తున్నావు? నలభై దాటు తున్నావు కదా. ఎందుకైనా మంచిది ఒకసారి డాక్టర్‌కి చూపించి అన్ని టెస్టులు చేయిద్దాం" అన్నాడు ఆమెను తనవైపు తిప్పుకుంటూ.

"నా ముఖం... నేను గుండ్రాయిలా బాగానే వున్నానుగానీ... ఏమండీ ముందీ సంగతి తేల్చండి. విక్కి ఫైనల్ ఇయర్ ప్రాజెక్టు ఎక్కడ చేయిద్దాం? కొంచెం పెద్ద కంపెనీ అయితే వాడికి ముందు ముందు మంచి ఎక్స్‌పోజర్ వుంటుందికదా" అంది.

ఆమె వంక జాలిగా చూసాడు సుధాకర్.

"విజయా! ఏ తల్లిదండ్రులకైనా తమ పిల్లలే సర్వస్వం. అది నేను కాద నను. కానీ నువ్వు విక్రమే నీ లోకంగా బతుకుతూ నీకోసం ఇంకో అందమైన ప్రపంచం వుందన్న వాస్తవాన్ని మర్చిపోతున్నావు. అది నేను ఇన్నేళ్లుగా గుర్తు చేస్తున్నా నువ్వు నిజంలోకి రాకుండా భ్రమల్లో తేలిపోతున్నావు. విక్రమ్ ఇప్పుడు రెక్కలు వచ్చిన పక్షి. త్వరలోనే వాడు తన గూడు వెతు క్కుంటూ ఎగిరిపోతాడు. వాడి ప్రపంచాన్ని అన్వేషిస్తూ వాడు మనల్ని వదిలి చాలా దూరం వెళ్లిపోతాడు. ఇప్పటికైనా నువ్వు కళ్లు తెరిచి నీ ప్రపం చాన్ని కనుక నువ్వు సృష్టించుకోలేకపోతే నువ్వేం అయిపోతావో ఊహించు కోవడానికే నాకు చాలా భయంగా వుంది" ఆఖరి మాటలకు గొంతు వణి కింది.

"అబ్బ...మీరు మరీనూ. ఏదో ఊహల్లో బతుకుతున్నాను అంటూ నన్నంటారు. కానీ నిజానికి మీరే అతిగా ఆలోచిస్తారు. అయినా నాకేమి టండీ... నేను మహారాణిని. నన్ను దేవతలా గుండెల్లో పెట్టుకుని అపురూ పంగా చూసుకునే దేవుడిలాంటి మీరున్నారు. అమ్మా అంటూ అనుక్షణం నా వెనకాలే తిరుగుతూ నన్నే గుండెకాయిలా చేసుకున్న కొండంత నా కొడుకున్నాడు. నాకు దేవుడిచ్చిన అద్భుతమైన వరాలు మీరు. నాకింత కన్నా ఇంకేం కావాలి? నేను ఇంకేం ప్రపంచాలు గెలవాలి" సుధాకర్ గుండె మీద తల వాల్చి అంది విజయ.

"పిచ్చి విజయ" ఆర్ద్రంగా అన్నాడతను ఆమెను దగ్గరగా తీసుకుంటూ.

***

"విజయా! విక్రమ్ అమెరికా వెళ్లాలంటే మనం 20 లక్షలుపైగానే పెట్టాలి. అది పెద్ద సమస్య కాదు. కానీ ప్రస్తుతం అమెరికాలో ఆర్థిక పరిస్థి తులు ఏమాత్రం బాగాలేవు. అందుకే విక్రమ్‌ని ఇండియాలోనే ఎక్కడైనా ఐఐటిలో ఎంటెక్ చేయిస్తేనే బావుంటుంది. వాడు కూడా అదే బెటర్ అంటు న్నాడు."

సుధాకర్ మాటలకు తల అడ్డంగా వూపుతూ "విక్రమ్ ఎట్టి పరిస్థితు ల్లోనూ అమెరికా వెళ్లి తీరాల్సిందే. అక్కడ ఎంఎస్ చేయాల్సిందే" విజయ పట్టుదలగా అంది.

"అమ్మా! నాన్న ఆరోగ్యం బాగాలేదు. షుగర్ అటాక్ అయింది. ఇన్సు లిన్ స్టార్ట్ చేసారు" విక్రమ్ ఇంకా ఏదో చెప్పబోయాడు.

అతన్ని కట్ చేస్తూ "విక్కీ... నీకేం తెలీదు. ఏవండీ... ఏది ఏమైనా విక్రమ్ అమెరికా వెళ్లి తీరాలి. పై చదువులు చదివి ప్రయోజకుడు అవ్వాలి అంతే" దృఢంగా అంది.

"ఇంకో ఏడాది ఆగి కనుక వెళితే అప్పుడు ఇక జాబ్స్‌కి ఏ ప్రాబ్లమ్ ఉండదేమో. అమ్మా! నిజం చెప్పాలంటే నిన్ను, నాన్నని వదిలి నేను అంత

దూరం వెళ్లనేమో అనిపిస్తోంది...''. విక్రమ్ గొంతులో కాస్తంత దైన్యం ధ్వనించింది.

"విక్కీ! ఊరుకో. ముందు అందరికీ అలాగే అనిపిస్తుంది. కానీ రోజులు గడిచేకొద్దీ అదే అలవాటైపోతుంది. అక్కడ నీక్కూడా... అలాగే ఇక్కడ నాక్కూడా'' కన్నీటి తెర కంట్లో తళుక్కుమని మెరుస్తుండగా డగ్గుత్తిగా అంది విజయ.

"అమ్మా!'' అప్రయత్నంగా విక్రమ్ కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి.

ఆ రోజు మొదలైన కన్నీళ్లు ఇంకా ధారగానే కారుతూనే వున్నాయి ఇటు భారతదేశంలో వున్న విజయ కళ్లల్లోంచి, అటు అమెరికా చేరిన విక్రమ్ కళ్లల్లోంచి.

★★★

"ఏమిటి విజయా! రోజురోజుకీ అలా సన్నగా పుల్లలా అయిపోతున్నావు? మరీ ఇంత బెంగ పెట్టుకుంటే ఎలా?'' కొంచెం కోపంగా అన్నాడు సుధాకర్.

"విక్రమ్ లేని లైఫ్‌కి అడ్జస్ట్ కావడం కొంచెం కష్టంగా ఉందండీ'' బేలగా తల వంచుకుని అంది.

"మరీ చిన్నపిల్లలా మాట్లాడకు. ఇదిగో ఇలా చూడు. తమ భవిష్యత్తును వెతుక్కుంటూ రోజుకి ఎన్నో వేలమంది విద్యార్థులు అమెరికా వెళ్లిపోతున్నారు. మరి అందరు తల్లిదండ్రులు నీలాగే తిండి మానేస్తున్నారా? ఇలా పేషెంట్‌లాగా అయిపోతున్నారా చెప్పు?'' మార్దవంగా అన్నాడు.

"ఏవండీ! విక్రమ్‌ని వదిలి ఒక్క క్షణం కూడా ఉండలేకపోయేదాన్ని. అలాంటిది ఇన్నిరోజులు ఎలా వున్నానో, ఇంకా ఎన్నిరోజులు గడపాలో తలచుకోవడానికే భయంగా వుంది. చాలా పిచ్చి పిచ్చి కలలు వస్తున్నాయి. మొన్న రాత్రి కడుపునొప్పిగా ఉందని ఫోన్ చేసాడు. 'అయ్యో విక్కీ, నొప్పిగా ఉందా?' అని అడగడానికి అక్కడ వాడి దగ్గర ఎవరుంటారు చెప్పండి''

"కంగారుపడకు. తగ్గిపోతుందిలే. కాస్త వాము కాటు నీళ్లు కలిపి ఇస్తాను. తాగితే నొప్పి పోతుంది' అంటూ వాడి వీపు రాస్తూ భోరోసా ఎవరిస్తారు చెప్పండి?'' దిగులుగా అంది.

"నిజం చెప్పు. అసలు నీ దిగులంతా వాడి మీదా, నా ఆరోగ్యం మీదా. విజయా! ఏవిటీ అర్థంలేని వెర్రితనం? నన్ను పెళ్లి చేసుకున్నాక నువ్వు మీ అమ్మానాన్నలకి వదిలిపెట్టి ఈ ఇంటికి రాలేదా? ఆ పల్లెటూరిలో మా అమ్మ నాన్నలని వదిలేసి విక్రమ్ చదువుకోసమని మనం పట్నం చేరలేదా? ఇలాగే ఇప్పుడు విక్రమ్ కూడా. అర్థం చేసుకో'' అనునయంగా అన్నాడు సుధాకర్.

"ఏమండీ! మన సిటీ కాపురానికి వెళ్లేరోజు 'నీ కొడుకు చదువుకోసం నా కొడుకును విడదీస్తున్నావు' అంటూ మీ అమ్మగారు వలవలా ఏడ్చారు. అప్పుడు ఆవిడ మరీ ఎందుకంత బాధపడుతున్నారో అని అనుకున్నాను. కానీ ఇప్పుడు నేనా బాధను అనుభవిస్తూ ఉంటే అదెంత భయంకరమైన నరకమో నాకు తెలిసి వస్తోంది. ఏమండీ ఊరెళ్లి ఒక్కసారి అత్తయ్యాని మామయ్యాని చూసొద్దాం. రేపు ట్రైన్ టిక్కెట్స్ తీసుకురండి'' కళ్లల్లో నీళ్లు తుడుచుకుంటూ అంది.

"నీకూ కొంచెం వాతావరణం మార్పు కావాలి. అదే బెటర్. వెళ్లి వద్దాంలే''


★★★

ఊళ్లో ఉన్న పదిరోజులు సందడిగా గడిచిపోయాయి.

సుధాకర్ తనవాళ్లతో హాయిగా గడిపాడు. విజయా కొద్దిగా రిలాక్స్ అయ్యింది.

బయలుదేరేముందురోజు "అత్తయ్యా! మాకేం తోచడంలేదు. మీరు మాతో వచ్చేయండి. అక్కడ అందరం కలసే వుందాం''అర్థింపుగా అడిగింది అత్తగారిని.


ఆవిడ నవ్వి "విజయా! పోనుపోను మాకులాగే మీకూ నెమ్మదిగా అల



## పాపం ఏనుగు

ఇటీవల కేరళలోని పాలక్కాడ్‌లో అడవిలోని దిగుడుబావిలోకి పడిపోయిందొక ఏనుగు. ఒక రోజంతా దాన్ని గోడలు త్రవ్వి ఆ ఏనుగుని కాపాడారు ఫారెస్టు ఉద్యోగులు.

-తటవర్తి



వాటయిపోతుంది. నువ్వు ఊరికే కంగారుపడిపోయి సుధాకర్‌ను హైరానా పెట్టేయకు. అయినా ఎప్పటికైనా మీరే ఇక్కడికి వెనక్కి తిరిగి రావాలి మీ ఇల్లు పొలాలు అన్నీ చూసుకోవడానికి'' శ్లేషగా అందావిడ.

విజయ ఏం మాట్లాడలేకపోయింది.

***

ఒక వారంరోజులు గడిచాక ఏం తోచక సాయంత్రంవేళ పక్క ఫ్లాట్‌లోకి వెళ్లింది.

"రా విజయా'' తార సాదరంగా ఆహ్వానించినా ఆమె ముఖంలో కొద్దిగా అనీజినెస్.

"మీరెళ్లి లోపల చదువుకోండి'' అంటూ హాల్లో చదువుకుంటున్న పిల్లల్ని లోపలకు పంపింది.

"విజయా! నువ్వు హాయిగా ఒడ్డెక్కేసావు. కానీ నేనింకా ఈ చదువుల సముద్రంలో ఈదుతూనే ఉన్నాను. ఏమిటో అంతా మాయాలోకంలాగా ఉంది. ఎటు వెళ్లినా చదువు చదువు. ఇదే వత్తిడి వాళ్లని తినేస్తోంది. మనల్ని పిచ్చివాళ్లను చేసేస్తోంది'' అంటూ సూక్తులు చెబుతూనే తార చదువు గురించి తప్పించి ఇంక ఏ సబ్జెక్టు గురించి మాట్లాడకపోవడంతో విసుగు పుట్టి విజయ ఇంటికి తిరిగి వచ్చేసింది.

***

"విజయా! విక్రమ్ ఫోన్'' కేక పెట్టాడు సుధాకర్.

"విక్కీ ఎలా వున్నావు?'' ఆత్రంగా అంది విజయ రిసీవర్ గట్టిగా పట్టుకుని.

"అమ్మా! నువ్వెలా వున్నావు? నేను బాగానే ఉన్నాను'' విక్రమ్ గొంతులో నైరాశ్యం.

"ఏమైంది విక్కీ...ఏమిటి నీ గొంతు అలా వుంది?'' ఆదుర్దాగా అడిగింది.

"అబ్బా... వాడు బాగానే ఉన్నాడులే, ఊరికే కంగారు పెట్టేయకు'' పక్క నుంచి అన్నాడు సుధాకర్.

కాసేపు మాట్లాడి ఫోన్ పెట్టేసి-

"ఏమండీ మీరేదో దాస్తున్నారు. నిజం చెప్పండి. అసలు విషయమేమిటో నాకు తెలియాలి'' గట్టిగా అంది.

"ఏంలేదు విజయా! విక్రమ్‌లాగా ఎంఎస్ పూర్తి చేసినవాళ్లు వేలల్లో వున్నారు. అందరికీ ఉద్యోగాలు దొరకడం కష్టంగా ఉంది. అక్కడున్న కన్సల్టెంటు టెంపరరీ జాబ్స్ చూపిస్తూ ఐదారుగురిని ఒక్క గదిలో కుక్కుతున్నాడు. ఆఖరికి వాడు ఇప్పుడు చేతులెత్తేస్తూ విక్రమ్‌కి ఉద్యోగం చూపించలేనంటున్నాడు.''

"ఏమండీ... మరి ఇప్పుడు ఎలా?''

"అదిగో అందుకే నువ్విలా డీలా పడతావనే వాడు నీకీ విషయం చెప్పవద్దన్నాడు. కొంచెం ఓపిక పడితే పరిస్థితులు చక్కబడతాయి'' సుధాకర్ ఆలోచిస్తూ అన్నాడు.

***


'తారా! విక్రమ్‌కి మంచి ఉద్యోగం వచ్చింది'' స్వీటు బాక్సు ఆమె చేతికి ఇచ్చి ఆనందంగా అంది విజయ.

"కంగ్రాట్యులేషన్స్. విక్రమ్‌కి నా అభినందనలు అందజేయి. విజయా... ఏమీ అనుకోకు. నేను మా వాడ్ని మాథ్స్ ట్యూషన్‌కి తీసుకుని వెళ్లాలి. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. మళ్లీ కలుస్తాను... ఉంటానే బై'' అంటూ తార గబగబా వెళ్లిపోయింది.

ఆమె వెళుతున్నవంకే చూస్తున్న విజయకు పదేళ్లక్రితం తన ప్రతిబింబం తారలో మళ్లీ కనిపించింది.

తరచి చూస్తే చుట్టుపక్కల ప్రతీ ఇంట్లో తన ప్రతిబింబాలే తిరుగాడుతున్నట్లుగా అనిపిస్తున్నాయి ఆమెకు.


'ఇంతా చేసి తానేం సాధించింది? పిల్లాడ్ని మంచి మార్కులు వచ్చేలా



## చైనా గోడ గట్టితనం రహస్యం

వినటానికి వింతగా ఉండవచ్చు కాని చైనా గోడ గట్టితనానికి కారణం అలనాడు సున్నంతోపాటు మెత్తగా ఉడికించిన బియ్యపు జావని మిక్స్ చేసి వాడటమేనట! నేటి సిమెంట్ మిక్స్ కూడ ఇవ్వలేని గట్టితనాన్ని బియ్యపు జావ యిచ్చిందని చైనాలోని జివాంగ్ యూనివర్శిటీ రీసెర్చి టీము పరిశోధనల్లో తేలిందిట!

-తటవర్తి



చదివించి అమెరికా పంపించింది అంతే. ఇందులో తన గొప్పేమిటి? మిగతావాళ్ల తక్కువేమిటి?

విక్రమ్ చదువుకోసం ఎంత ఫూలిష్‌గా తన జీవితంలో ఎన్నెన్నో చిన్న చిన్న ఆనందాల్ని సైతం త్యాగం చేసింది. ఎంతోమంది ఆత్మీయుల్ని దూరం చేసుకుంది. పూర్తిగా జీవితాన్నే వృధా చేసుకుంది.

అయినా ఇప్పుడనుకుని ఏం లాభం? చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉంది తన స్థితి.

'అయ్యో...మీరు నాకులాగ రోబోట్‌లా అవ్వకండి. జీవితంలోని చిన్న చిన్న ఆనందాల్ని మిస్ చేసుకోకండి. అందమైన అనుభూతులతో జీవితాన్ని గడపండి' అని చెబుతుంటే-

"చాల్లేవమ్మా నువ్వు చేసిందొకటి, నీతులు చెప్పేదొకటి" అంటూ హేళన చేస్తున్నారు.

విజయకి తల పగిలిపోతున్నట్లుగా అనిపించింది.

★★★

"ఏమండీ! విక్రమ్ వెళ్లి నాలుగేళ్లు దాటుతోంది. ఇక్కడ మనం ఒంటరిగా అనారోగ్యంతో పోరాడుతూ, అక్కడ వాడు డాలర్ల వేటలో పడరాని పాట్లు పడుతూ...ఎందుకొచ్చిన తిప్పలు ఇవి? రాత్రిళ్లు నిద్ర పట్టక ఇద్దరం పక్కమీద ఊరికే దొర్లడాలు, తెల్లవారి అందరి ముందు 'మా అబ్బాయికి అమెరికాలో పెద్ద ఉద్యోగం... లక్షల్లో జీతం వస్తుంది' అంటూ లేనిపోని గొప్పలు. ఎందుకండీ ఈ బతుకులు? ఎవరికోసం ఈ ఆత్మవంచనలు?" ఆవేదనగా అంది.

"విజయా! ఏమైంది?" ఆమె కళ్లల్లోకి లోతుగా చూస్తూ అన్నాడు సుధాకర్.

"ఏమో నాకు తెలియడంలేదు. కానీ మనస్సంతా ఏదో తెలియని ఆందోళన. మీకు ఒంట్లో బాగోలేనప్పటినుంచీ నాకు చాలా భయం పట్టుకుంది. ఏమండీ వెంటనే విక్రమ్‌ని వచ్చేయమనండి ప్లీజ్" బేలగా అంది విజయ.

"విజయా...నువ్వేనా ఇలా మాట్లాడుతున్నది. నమ్మలేకపోతున్నాను" ఆశ్చర్యంగా అన్నాడు సుధాకర్.

"కానీ ఇప్పుడు వాడు అక్కడ లైఫ్‌కి అలవాటుపడి అమెరికా వదిలి రానంటాడేమో అన్న అపనమ్మకం పట్టుకుంది నాకు. మీరే ఎలాగైనా ఒప్పించాలి వాడిని."

"విజయా...సీరియస్‌గా అంటున్నావా?"

"నిజంగానే అంటున్నానండీ... రోజురోజుకీ వాడిమీద దిగులు ఎక్కవవుతోంది."

"అలాగే" అంటూ విక్రమ్‌కి ఫోన్ కలిపి సుధాకర్ "హాయ్ విక్కీ" అన్నాడు.

"నాన్నా... ఎలా వున్నారు?"

"బాగానే వున్నాను. నువ్వెలా వున్నావు?"


"నాన్నా! ఈ సిటీ, ఈ జాబ్ బాగానే వున్నాయి. కానీ ఏదన్నా సాధించాలని, బాగా గొప్పగా బతకాలని అనిపించడంలేదు నాన్నా... అనుక్షణం మన ఊరు, మా ఫ్రెండ్స్, మీరే గుర్తుకు వస్తున్నారు."

"ఎందుకని అలా?"

"ఇన్నేళ్లుగా చేస్తున్న ఉద్యోగం నుంచి హఠాత్తుగా గెంటేసేప్పటికి చాలా డిప్రెస్ అయ్యాను నాన్నా"


"కానీ విక్రమ్... ప్రస్తుతం ఇండియాలో కూడా సాఫ్ట్‌వేర్ పరిస్థితి అలాగే వుంది."

'మేబీ... కాదనను. కానీ మన ఇండియాలో నన్ను జాబ్‌లోంచి తీసేయడానికి, అమెరికాలో జాబ్ పోవడానికి చాలా తేడా వుంది. పక్కింటి వాడితో విరోధానికి, పొరుగుదేశం వాళ్లతో విరోధంలో తేడా ఉన్నట్లుగా... పొరుగు వాడు దండెత్తితే మనమందరం మనలో ఎన్ని గొడవలు ఉన్నా అందరూ ఒక్కసారిగా ఒక్కటైపోతాం. నాన్నా! ఈ నేల నాది కాదు, ఈ మనుష్యులు నావాళ్లు కారని ఇప్పుడిప్పుడే తెలిసివస్తోంది. నా గూడుకాని చోట నేను ఇర



## 'తోటరాముని'గా రానా


కె.వి.రెడ్డి అపూర్వ సృష్టి, ఎన్టీఆర్‌కు మాస్ హీరోగా తిరుగులేని ఇమేజ్‌ని తీసుకువచ్చిన అలనాటి మేటి చిత్రం 'పాతాళభైరవి'ని మరలా తెరకెక్కించడానికి సన్నాహాలు జరుగుతున్నాయనే ఊహాగానాలు షికార్లు చేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతున్న ఈ సరికొత్త 'పాతాళభైరవి'లో తోటరామునిగా రానా నటిస్తున్నాడట. ఇద్దరు భారీ నిర్మాతలు కలసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఎలాంటి సంచలనం రేకెత్తిస్తుందో వేచి చూడాల్సిందే!



కడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎంత మూర్ఖత్వమో చెప్పు?''

"ఈ ఏడాదిబట్టి ప్రపంచం మొత్తం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పరిస్థితి అలాగే వుందిగా విక్రమ్?''


"కావచ్చుగానీ.. మరిన్నాళ్లు నేను ఇక్కడ ఎందుకంత చాకిరి చేసాను? ఈ కంపెనీ అభివృద్ధి కోసం ఎందుకింత కష్టపడ్డాను. కేవలం ఈ డాలర్ల కోసమేనా నాన్నా? ఏం ఆశించి మీ అందరినీ వదిలి నేనిక్కడికి వచ్చానో నాకర్థంకావడంలేదు. నాకైతే చాలా అయోమయంగా అనిపిస్తోంది'' అన్నాడు విక్రమ్.



## వేల చాక్లెట్లు తిన్న ఫ్యామిలీ

రెండ్‌కార్ సిటీకి చెందిన 53 ఏళ్ళ పేట్ అనే మాజీ సైనికుడు, భార్య, కొడుకులిద్దరూ కలిసి 3000 పౌండ్లు ఖర్చుపెట్టి 20 వేల చాక్లెట్లబార్లని కొని రెండునెలలపాటు బ్రేక్‌ఫాస్టు, డిన్నర్‌లకి వాటినే తింటూ గడిపారుట. వాళ్ళకి చాక్లెట్ల మీద వెగటయితే కలిగింది కానీ ఆ చాక్లెట్‌బార్ల రేపర్లని చూపించి ఆ కంపెనీ నుంచి 12 వేల పౌండ్ల బహుమతిని గెల్చుకోవటమే కాకుండా ఆస్ట్రేలియా, డిస్నీలాండ్, పేరిస్, నగరాలకి హాలిడే టిక్కెట్లని, ఒక డివిడి ప్లేయర్ని గెల్చుకున్నారుట!

-తటవర్తి




"విక్రమ్! నాకు ఇరవైవేలు దాకా జీతం వస్తుంది. మనకి సొంత ఫ్లాట్ వుంది. ఊళ్లో ఇల్లు, పొలాలు వున్నాయి. నీకో 20 వేల ఉద్యోగం ఇండియాలో దొరక్కపోదు. ఈ డబ్బంతా ఏ చేసుకుంటాం చెప్పు ఇంకేం ఆలోచించకు. వెంటనే బయలుదేరి ఇండియా వచ్చేసేయి'' సుధాకర్ గబగబా అన్నాడు.

"లేదు నాన్నా... నేను ఇప్పుడిప్పుడే రాలేను. నాన్నా.. అమ్మని ఫోన్ దగ్గరకు పిలువు'' అన్నాడు విక్రమ్.

విక్రమ్ మాటలకు చలించిపోయింది విజయ.

"విక్రమ్'' వస్తున్న ఏడుపును ఆపుకుంటూ అంది విజయ.

"అమ్మా! ఎలా వున్నావు?''

'అమ్మ' అన్న విక్రమ్ పిలుపు ఆమె గుండె లోతుల్లో ఎక్కడో తడి. కొడుకు సాన్నిధ్యం కోసం ఆరాటం. అతని స్పర్శకోసం తపన.

"విక్రమ్... నేను అంతా విన్నాను. కానీ ఎందుకు అమ్మ దగ్గర నిజాలు దాస్తున్నావు చెప్పు''

"అమ్మా... అదేం లేదు. నేను బాగానే ఉన్నాను. నువ్వు కోరుకున్నట్లు కొద్దిరోజులైతే ఇంకా మంచి జాబ్స్ వచ్చి సెటిల్ అయిపోతాను. డోంట్ వర్రీ'' కంగారుగా అన్నాడు విక్రమ్.

"విక్రమ్! ఇంకేం దాయకు. అయినా నేనొక్క విషయం అడుగుతాను. ఒక్క ముక్కలో జవాబు చెప్పు. నా కోసం తప్పుడు సమాధానం చెప్తే మటుకు నన్ను చంపినంత ఒట్టు... సరేనా'' ఆవేదన సుళ్లు తిరిగింది ఆమె కంఠంలో.

"అమ్మా! ఏమిటా మాటలు'' విలవిల్లాడింది విక్కి మనసు.

"నీ ఎదుగుదలకి మా బంధం అడ్డు రాకూడదు. మా పాశం నిన్ను బలవంతంగా వెనక్కి లాగకూడదు. విక్కీ నాకు నిజం చెప్పు. నీకు అమెరికాలో ఉండాలని ఉందా? ఇండియా తిరిగి వచ్చి మాతో ఉండాలని ఉందా? '' అంది విజయ.''

"అమ్మా'' జవాబు చెప్పలేనట్లుగా అన్నాడు.

"విక్కీ...సమాధానం కావాలి'' స్థిరంగా అంది.

ఒక్క క్షణం మౌనం తరువాత...

"ఇక్కడ మనుష్యులు వున్నారు, కానీ మమతలు లేవు. ఇక్కడ డబ్బు ఉంది. కానీ ఆనందంలేదు. ఇక్కడ సుఖం ఉంది. కానీ సంతోషంలేదు. ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయి. కానీ చిరునవ్వు లేదు. ఇక్కడ బతుకు ఉంది కానీ జీవితం లేదు.''

చటుక్కున విజయ కళ్లల్లోంచి కన్నీళ్లు జలజలా రాలాయి.

"విక్కీ! త్వరగా వచ్చేయ్ కన్నా. ఈ క్షణం నుంచి నీ రాక కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తాను''

"వెల్‌కమ్ టు ఇండియా విక్రమ్'' సుధాకర్ వెనుకనుంచి హుషారుగా అన్నాడు విజయని దగ్గరికి తీసుకుంటూ.

***

విమానం భారతదేశపు నేలమీద వాలింది.

విక్రమ్ పంజరం వీడిన పక్షిలా స్వేచ్ఛగా వాలాడు 'సారే జహాసే అచ్చా' అంటూ, తన మూలాల్ని వెతుక్కుంటూ, తన అస్థిత్వాన్ని చాటుకుంటూ, ఆత్మీయతా అనురాగాల్ని తహతహగా కోరుకుంటూ!

★